## మొబైల్ వైద్య శిబిరం ప్రారంభం


మొబైల్ క్యాంపును ప్రారంభిస్తున్న కౌన్సిలర్ శివారెడ్డి

మణికొండ,అక్టోబర్ 15 : అనుకోకుండా గుండెలో నొప్పిరావడంతో అందుబాటులో ఉన్న ఆసుపత్రికి తరలించే లోపే రోగి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు తరుచూ విన్పిస్తున్న ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో మొబైల్ హార్ట్ వైద్య శిబిరం ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజల ప్రాణాలను కాపాడుతుందని కోకాపేట కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి అన్నారు. ఆదివారం కోకాపేట కమ్యూనిటీహాల్‌లో శ్రావణి మొబైల్ హార్ట్ క్యాంపును స్థానిక కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఎస్ఎహెచ్ఎస్ జాతీయ అధ్యక్షుడు దాస్ రామ్‌నాయక్, మున్సిపాలిటీ శానిటేషన్ సూపర్‌వైజర్ మహిపాల్ పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు

బండ్లగూడ, అక్టోబర్ 15 : ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆల్ కాలనీ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ సభ్యులు నరేందర్ పేర్కొన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోర్టు వ్యూకాలనీలో అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆల్ కాలనీ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ సభ్యులు నరేందర్, నదీమ్, సుధాకర్, రాధాకృష్ణ తదితరులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కోర్టు వ్యూ కాలనీ అధ్యక్షులు వేణుగోపాల్ బాణాల, ఉపాధ్యక్షులు రమణమూర్తి, కార్యదర్శి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు దుస్తులు పంపిణీ


దుస్తులు, డప్పులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సతీశ్‌యాదవ్

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 15 : పంచాయతీ కార్మికులకు దసరా పండుగా సందర్భంగా హమిదుల్లానగర్ గ్రామ సర్పంచ్ వట్టెల సతీశ్ యాదవ్ ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులతో పాటు డప్పు కళాకారులకు డప్పులు పంపిణీ చేశామని తెలిపారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గెలిచిన నుంచి ప్రతి ఏడాది దసరా పండుగకు కార్మికులకు దుస్తులు ఇస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పరమేశ్‌యాదవ్, సురేందర్,నాయకులు యాదగిరి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మల్లారెడ్డి,శ్రీకాంత్,సాయికుమార్ కార్మికులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం



మండలంలోని పెద్దగోల్కొండ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల వెనుక భాగంలో ఉన్న నూతన కాలనీలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులను గుర్తించిన గ్రామ సర్పంచ్ కామోనబాయి లక్ష్మయ్య తన సొంత ఖర్చులతో నూతన బోరువేయించి మోటర్ బిగించారు.

–శంషాబాద్ రూరల్, అక్టోబర్ 15 :

# దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం


ప్రత్యేక పూజలు చేస్తున్న నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్

మణికొండ, అక్టోబర్ 15 : విజయదశమి నవరాత్రి ఉత్సవాలు రాజేంద్రనగర్ నియోకవర్గ వ్యాప్తంగా ప్రారంభమైయ్యాయి. నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్, గండిపేట, రాజేంద్రనగర్ మండలాల పరిధిలోని గ్రామాలు, వాడలల్లో దుర్గామాత్ర అమ్మవారికి వివిధ రూపాలలో అలంరించి నవరాత్రి నిష్టతో కూడిన ప్రత్యేక పూజలను ఆదివారం నుంచి ప్రారంభించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నల్లపోచమ్మ ఆలయం, వట్టినాగులపల్లిలోని శ్రీభవాని యువజన సంఘ ఆవరణలో, ఖానాపురంలోని శ్రీ వరసిద్ధి వినాయక మండపంలో, గండిపేటలోని గండిమైసమ్మదేవాలయ ప్రాంగణంలో, నార్సింగిలోని లక్ష్మీమాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండపాలల్లో అమ్మవారి దీక్షను బూని తొమ్మిదిరోజులు కటిక నేల నిద్రిస్తూ, ఒంటిపూట బోజనాలను స్వీకరించి భక్తులు నవరాత్రి దీక్షను తీసుకున్నారు. ఆదివారం మొదటి పూజ కావడంతో అమ్మవారి దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో మండపాల వద్దకు చేరుకుని శ్రీమాత్రే నమః మంత్రాన్ని జపిస్తూ తమ మొక్కులను తీర్చుకున్నారు.

# బీఆర్ఎస్‌ది జనరంజక మ్యానిఫెస్టో

మణికొండ, అక్టోబర్ 15 : ప్రజాసంక్షేమమే ప్రధాన లక్ష్యంగా అన్నివర్గాలకు సముచితమైన సుపరిపాలనను అందించే సత్తా సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని ప్రజలు నిర్ణయించారని, మరోసారి రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయం బీఆర్ఎస్ సాధిస్తుందని నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేశ్‌గౌడ్ అన్నారు. ఆదివారం నార్సింగిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోపై ఆయన మాట్లాడుతూ సౌభాగ్యలక్ష్మి, ఉచిత సిలిండర్, బీమా, ఆసరా ఫించన్లు, అన్నపూర్ణ, ఆరోగ్యరక్ష,డబుల్ బెడ్‌రూం, అసైన్డ్‌భూముల క్రమబద్ధీకరణ అనేక పథకాలను మరోసారి రెట్టింపు చేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమేనన్నారు. రైతు బంధు పెంపు, ఆసరా పింఛన్ల పెంపు, కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా, అందరికీ సన్నబియ్యం, అర్హులైన మహిళలకు నెలకు


నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్

3వేల భృతి, రూ.400లకే గ్యాస్ సిలిండర్ పథకం, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి రూ.15లక్షలకు పెంపు, పేదలకు ఇండ్ల స్థలాలు, అగ్రవర్ణ పేదలకు రెసిడెన్షియల్ పాఠశాలలు, అనాథలైన పిల్లలకు ప్రత్యేక పాలసీ, వెల్లడించడంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రకాశ్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుం టామని తెలిపారు.

### బీఆర్ఎస్ గెలుపు ఖాయం



నిరుపేదలను ఆదుకునే సంకల్పంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన మేనిఫెస్టోను రూపొందించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం కల్పిస్తూ అందరి మన్ననలను పొందుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఈసారి కూడా భారీ మెజార్టీతో పాటు అత్యధిక సీట్లతో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయం.

–అర్చన జయప్రకాశ్, కార్పొరేటర్

### అన్నదాతకు భరోసా



అన్ని వర్గాలను ఆకట్టుకునే విధంగా బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో ఉంది. ఆసరా పింఛన్లు 2016 నుంచి పెంచడం హర్షణీయం. రైతులకు రైతు బంధు సాయం కింద ఎకరాకు 10వేల నుంచి 16వేలు రూపాయలు పెంచుతామని భరోసా కల్పించారు. పేద మహిళకు ప్రతి నెల రూ. 3వేలు ప్రకటించడం సంతోషం. ప్రతి ఒక్కరూ బీఆర్‌కే మద్దతు ఇవ్వాలి

–చంద్రారెడ్డి,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు

### రూ. 12వేల హామీ సంతోషం



నా చిన్ననాటి నుంచి ఎంతమంది సీఎంలు వచ్చిన ఎవరు రైతుకు పెట్టుబడి సాయం చేయలే... గతంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియక బోరుమోటర్ దగ్గర కాపలాగా ఉండేవాళ్లం. తెలంగాణ వచ్చిన నుంచి 24 గంటల పాటు కరెంట్ ఇస్తుండటంతో మాకు సమయం ఉన్నప్పుడు మోటర్ పెట్టుకొని వ్యవసాయం చేసుకుంటున్నం. ఎకరా భూమికి రూ. 12వేలు పెంచి ఇవ్వడానికి హామీ ఇవ్వడం సంతోషం.

–గొంగళ్ల అంజయ్య, రైతు సుల్తాన్‌పల్లి

### కేసీఆర్ వెంటే మహిళలు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది. మహిళలకు ప్రతి నెల మూడు వేల భృతి అందించాలనే నిర్ణయం తీసుకోవడం బాగుంది. మానవీయమైన మరో మంచి పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ వారికి భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే మహిళా శక్తి ఉంది.

–సౌమ్య, కాటేదాన్

### పేదలకు అండగా మ్యానిఫెస్టో



అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా ఉంది. మ్యానిఫెస్టో పేద ప్రజల సంక్షేమానికి దోహదపడేలా ఉంది. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతున్నారు. మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతారు.

– రక్షణ్‌కుమార్, హైదర్‌గూడ

### పేదల కోసమే దళితబంధు



రాష్ట్రంలో ఇళ్లు లేని పేద వారు ఉండవద్దనే సంకల్పంతో సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారు. మాతో ఉన్న వారికి ఎంతో మందికి దరఖాస్తులు చేసుకున్న వెంటనే డబుల్ బెడ్‌రూమ్‌లు అందాయి. ఇతర ఏ రాష్ట్రాల్లో లేని పథకాలు మన రాష్ట్రంలో కొనసా గుతు న్నాయి. తాము కూడా డబుల్ బెడ్‌రూమ్‌లకు దరఖాస్తు చేసుకున్నాం. త్వరలో మా సొంతింటి కల నెరవేరుతుంది.

– వెంకటేశ్, అత్తాపూర్

### ఆసరాగా నిలుస్తున్న పింఛన్



నాకు పెద్దకొడుకులా ఆసరాగా సీఎం కేసీఆర్ ఉంటు ప్రతి నెల రూ. 2016 పింఛన్ అందిస్తున్నాడు. గతపదేళ్ల క్రితం 200 రూపాయలు ఇచ్చెవాళ్లు. ఇచ్చిన 200 సరిపోక ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు ఓట్లలో కేసీఆర్‌ను గెలిపిస్తే మాకు మరింత అండగా ఉంటానని హామి ఇవ్వడంతో పాటు పింఛన్లు రూ. 3016 పెంచి ఇస్తానని చెప్పడంతో ధైర్యం వచ్చింది. మాకు మరింత ఆసరాగా ఉంటుంది.

–కమలమ్మ,మైలారం

### మా మద్దతు బీఆర్ఎస్‌కే



ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న హౌసింగ్ పాలసీ చక్కగా ఉంది. దీనిని ఇలాగే కొనసాగిస్తు నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్‌లను అందించాలి. పేద ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారు. దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేయని పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ఎంతో గొప్పగా పేదలందరికీ అందిస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటున్నారు. తమ మద్దతు మరోసారి కేసీఆర్‌కే.

–శ్రీనివాస్, పాండురంగానగర్